# పబ్లికు సేవకుల (పరిశీలనల) చట్టము, 1850

(1850 లోని 37వ చట్టము)

పబ్లికు సేవకుల ప్రవర్తనను గూర్చిన పరిశీలనలను క్రమబద్ధము చేయుటకొరకైన చట్టము.

[1వ నవంబరు, 1850]

ప్రభుత్వ మంజూరీ లేకుండ తమ ఉద్యోగముల నుండి తొలగించుటకు వీలులేని పబ్లికు సేవకుల ప్రవర్తనను గూర్చిన పరిశీలనలను క్రమబద్ధము చేయుటకైన శాసనమును సవరించుటయు భారతదేశమునందంతటను దానిని ఏక రూపముగా నుండునట్లు చేయుటయు ఉపయుక్తమైనందున, ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

**చట్టముల రద్దు.**

1. రద్దుచేయు చట్టము, 1870 (1870 లోని 14వ చట్టము) యొక్క 1వ పరిచ్ఛేదము మరియు అనుసూచి, భాగము 2 ద్వారా రద్దు చేయబడినది.

**కొందరు పబ్లికు సేవకుల ప్రవర్తన గూర్చిన బహిరంగ పరిశీలనకు ఆరోపణాంశములను రూపొందింపజేయుట.**

2. ప్రభుత్వ సేవలో నున్నట్టియు ప్రభుత్వ మంజూరీ లేకుండ తమను ఉద్యోగమునుండి తొలగించుటకు వీలు లేనట్టియు, ఎవరేని వ్యక్తి యొక్క దుష్ప్రవర్తనను గూర్చిన ఏదేని ఆరోపణలోని నిజానిజములను గూర్చి సక్రమమైన బహిరంగ పరిశీలన జరుపుటకు సరియైన ఆధారము లున్నవని ప్రభుత్వము అభిప్రాయ పడినప్పుడెల్లను, అది ఆ ఆరోపణలను వేరువేరు ఆరోపణాంశములుగా రూపొందింప జేయ వచ్చును మరియు వాటి నిజానిజములను గూర్చి సక్రమమైన బహిరంగ పరిశీలన చేయవలసినదిగా ఉత్తరువు చేయవచ్చును.

**పరిశీలన అప్పగింపబడదగు ప్రాధికారులు: నిందితునికి నోటీసు.**

3. ఆ పరిశీలనను న్యాయస్థానమునకు, బోర్డుకు లేక నిందిత వ్యక్తి అధీనస్థుడై యుండు ఎవరేని ప్రాధికారికి గాని, ప్రభుత్వముచే ప్రత్యేకముగా ఇందు నిమిత్తము కమీషనర్లుగా నియమింపబడు ఎవరేని ఇతర వ్యక్తి లేక వ్యక్తులకు గాని అప్పగించవచ్చును. అట్టి అప్పగింతను గూర్చి నోటీసును పరిశీలన ప్రారంభమగుటకు కనీసము పది దినములు ముందుగా నిందిత వ్యక్తికి ఈయవలెను.

**ప్రభుత్వ అభియోగమును జరిపించుట.**

4. అభియోగమును జరిపించుట సబబని ప్రభుత్వము తలచినప్పుడు తన తరపున అభియోగము జరిపించుటకు ఎవరేని ఒక వ్యక్తిని నామనిర్దేశము చేయవలెను.

**నిందమోపువాని ఆరోపణ వ్రాయబడి సత్యాపన మొనర్చబడవలెను. అబద్ధపు నిందారోపణకు శాస్తి ప్రభుత్వము పరిశీలన జరిపించుట.**

5. నిందమోపువానిచే ఆరోపణ తేబడినపుడు ఆ నిందారోపణము వ్రాతలో నుండవలెననియు నిందమోపువాని ప్రమాణము లేక సత్యనిష్ఠాపూర్వక ప్రతిజ్ఞ ద్వారా సత్యాపనము చేయబడవలెననియు ప్రభుత్వము కోరవలెను, మరియుఅట్టి ప్రమాణము లేక ప్రతిజ్ఞ చేసి బుద్ధిపూర్వకముగాను విద్వేషముతోను ఈ చట్టము క్రింద ఏదేని అబద్ధపు నిందారోపణను జేయు ప్రతి వ్యక్తియు తప్పుడు సాక్ష్యమునకు గల శాస్తులకు పాత్రుడగును, అయితే పైన చెప్పినట్లు ప్రమాణము, లేక సత్య నిష్ఠా పూర్వక ప్రతిజ్ఞద్వారా సత్యాపన చేయబడిన నిందారోపణము లేకనే ప్రభుత్వము సబబని తలచు ఏదేని పరిశీలనను ఆరంభించుట నుండి ప్రభుత్వమును నివారించునదిగా ఈ అనుశాసనమును అన్వయించరాదు.

**అభియోగమును జరిగించుట నిందమోపువానికి ప్రభుత్వముచే వదలబడినపుడు అతని నుండి హామీ.**

6. నిందమోపువానిచే ఆరోపణలు చేయబడి యుండి, అభియోగము జరిగించుట అతనికే వదలుట సబబని ప్రభుత్వము తలచునెడల, అతడు హాజరై ఆ అభియోగమును సాంతముగ, సార్థకముగ జరిగించుటకును, సందర్భాను సారముగా, ద్వేషపూర్వక అభియోగమునకు, తప్పుడు సాక్ష్యమునకు, లేక తప్పుడు సాక్ష్యము ఇప్పించినందుకు తరువాత అతనిపై తేదగు ఏదేని ప్రత్యారోపణమునకు గాని, చర్యకు గాని సమాధానము ఇచ్చుటకును, యుక్తమైన హామీ సమ కూర్చుమని ప్రభుత్వము కమీషనును నియమించుటకు పూర్వమే అతనిని కోరవలెను.

**అభియోగమును జరుపుటను, తాము విరమించు కొని, నిందమోపునతడు కొనసాగించుటను అనుమతించుటకు ప్రభుత్వమునకు అధికారము.**

7. చర్యలలోని తరువాతి ఏ దశయందైనను, ప్రభుత్వము, తమకు సబబని తోచినచో, ఆ అభియోగము జరుపుటను విరమించు కొనవచ్చును, మరియు అట్టి సందర్భములో, నిందమోపువానిచే దరఖాస్తుపై, ఆ అభియోగమును అతడు కొనసాగింప గోరినచో, ఇందు ఇంతకు ముందు చెప్పినట్లు అతడు హామీ సమకూర్చిన మీదట, ప్రభుత్వమునకు సబబని తోచినచో ఆ అభియోగమును కొనసాగించుటకు అతనికి అనుమతి నీయవచ్చును.

కమీషనర్ల అధికారములు, వారి రక్షణ, వారి ఆదేశికలను తామీలు జేయుట.

8. కమీషనర్లు, తమ చర్యలకు జరిగెడు ధిక్కారములను, ఆటంకములను శిక్షించుటకై, సివిలు మరియు క్రిమినలు న్యాయస్థానములకు క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1898 క్రింద ఈయబడిన అధికారమునే కలిగియుందురు, మరియు సాక్షులకు సమనులు జారీచేయుటకు, దస్తావేజులను దాఖలుచేయించుటకు, మరియు కమీషనును బట్టి తమకు గల కర్తవ్యముల నిర్వర్తనమునకై, అట్లు ఈయబడిన అధికారములనే కలిగియుందురు; వారు, అట్టి జిల్లా మరియు నగర న్యాయాధీశులకు గల రక్షణ హక్కునే కలిగియుందురు. అయితే సాక్షులను హాజరు పరిపించునట్టి ఆదేశికలుగాని ఇతర నిర్బంధ ఆదేశికలుగాని అన్నియు ఆ ఆదేశిక అందజేయుబడవలసిన సాక్షి, లేదా ఇతర వ్యక్తి ఎవరి అధికారతాపరిధిలో నివసించుచుండునో ఆ జిల్లా లేక నగర న్యాయాధీశుని ద్వారాను, మరియు అతడు కలకత్తా, మద్రాసు లేక బొంబాయిలో నివసించుచున్నచో అచ్చటి సర్వోన్నత న్యాయస్థానము ద్వారాను తామీలు చేయించి అమలు చేయించవలెను; ఆ కమీషను ఒక న్యాయస్థానమునకు గాని తన సాధారణ ప్రాధికారమును వినియోగించుటలో ఆదేశికులను జారీచేయు అధికారము కలిగియున్న ఇతర వ్యక్తికి లేక వ్యక్తులకు గాని ఈయబడినప్పుడు, వారు ఆ కమీషను నిమిత్తమై అట్టి అధికారమును కూడ వినియోగించవచ్చును.

కమీషను క్రింద వ్యవహరించు న్యాయస్థానము మొదలైనవాటి అధికారములు

ఆదేశికలను పాటించనందుకు శాస్తి.

9. కమీషను నిమిత్తము పైన చెప్పినట్లు జారీచేయుబడిన ఏదేని శాసనసమ్మత ఆదేశికను పాటించని వ్యక్తులందరు, ఆ ఆదేశికను అమలు జరిపిన న్యాయస్థానము, లేక ఇతర ప్రాధికారి నుండి ఆరంభములోనే అది జారీ చేయుబడినయెట్లో అట్లే శాస్తులకు పాత్రులగుదురు.

ఆరోపణ నకలును, జాబితాను నిందితునికి అందజేయ వలసి యుండుట.

10. ఆరోపణాంశముల నకలు, మరియు ఆ ప్రతియొక్క ఆరోపణమును నిరూపించు దస్తావేజుల యొక్కయు సాక్షుల యొక్కయు జాబితా, వాటిని అందజేయు దినమును మరియు పరిశీలన మొదటి దినమును మినహాయించి, పరిశీలన ప్రారంభమగుటకు కనీసము మూడు దినములు ముందుగా, నిందితునకు అందజేయుబడవలెను.

పరిశీలన ప్రారంభమున ప్రక్రియ.

11. పరిశీలనాప్రారంభమున ప్రాసిక్యూటరు, ఆరోపణాంశములను కమీషనర్లకు చూపి బహిరంగముగ చదివి వినిపించవలెను. మరియు అటు తరువాత, అట్టి ఒక్కొక్కదాని విషయమున తాను "దోషినని" గాని "నిర్దోషినని" గాని మనవి చేసుకొనుమని నిందితునికోరి, అతని మనవిని వెంటనే ఆరోపణాంశములతో రికార్డు చేయవలెను. నిందిత వ్యక్తి స్వయముగా గాని, అతని న్యాయవాది లేక ఏజెంటు ద్వారాగాని ఆరోపణలకు సమాధాన మిచ్చుటకై హాజరగుటకు నిరాకరించిన యెడలను, లేక యుక్తమైన కారణము లేకుండ హాజరు కానియెడలను, అతడు ఆ ఆరోపణాంశములు నిజమని ఒప్పుకొనినట్లు ఎంచబడును.

నిందితుని గైరుహాజరీ మరియు ఆరోపణల ఒప్పుకోలు.

ప్రాసిక్యూటరుకు ప్రసంగించు హక్కు.

12. అటుపై ప్రాసిక్యూటరు, ఆరోపణాంశములను వాటిని రుజువు పరచనెంచిన సాక్ష్యమును విశదీకరించుచు కమీషనర్ల సమక్షమున ప్రసంగించుటకు హక్కు కలిగి యుండును, అతని ప్రసంగమును రికార్డులో చేర్చరాదు.

ప్రాసిక్యూషను తరపున సాక్ష్యము మరియు సాక్షుల పరీక్ష ప్రాసిక్యూటరుచే పునః పరీక్ష.

13. అటుపై ప్రాసిక్యూషను తరపున వాఙ్గ్మూల మరియు దస్తావేజీ సాక్ష్యమును ప్రదర్శించవలెను, సాక్షులు ప్రాసిక్యూటరుచే లేక అతని తరపున పరీక్షింపబడవలెను, మరియు నిందితునిచే లేక అతని తరపున అడ్డ పరీక్ష చేయుబడ వచ్చును. సాక్షుల అడ్డ పరీక్ష లోనిదై, క్రొత్త విషయము గానట్టి ఏ అంశములపై అయినను కమీషనర్ల అనుజ్ఞ లేకుండనే, ఆ సాక్షులను పునఃపరీక్ష చేయుటకు ప్రాసిక్యూటరుకు హక్కు ఉండును, కమీషనర్లు కూడ తాము సబబని తలచు ప్రశ్నలు వారికి వేయవచ్చును.

ప్రాసిక్యూషను తరపున క్రొత్త సాక్ష్యము స్వీకరించుటకు లేక కోరుటకు అధికారము వాయిదా పొందుటకు నిందితుని హక్కు.

14. ప్రాసిక్యూషను తరపున కేసును ముగించుటకు పూర్వము, ఆవశ్యకమని తోచుచో, కమీషనర్లు తమ వివేచనానుసారము, నిందితుడైన వ్యక్తికి ఈయబడిన జాబితాలో చేర్చబడని సాక్ష్యమును ప్రదర్శించుటకు ప్రాసిక్యూటరుకు అనుమతి నీయవచ్చును, లేక క్రొత్త సాక్ష్యము కావలెనని తామే కోరవచ్చును, మరియు అట్టి సందర్భములో నిందిత వ్యక్తి వాయిదా కోరినచో, అట్టి క్రొత్త సాక్ష్యమును ప్రదర్శించుటకు పూర్వము, వాయిదా వేసిన దినమును, ఎప్పటికి వాయిదా వేయబడినదో ఆ దినమును మినహాయించి, మూడు పూర్తి దినముల వరకు ఆ చర్యలను వాయిదా వేయించుకొనుటకు నిందితునికి హక్కు ఉండును.

నిందితుని ఉత్తరవాదము వ్రాతపూర్వకముగా ఉన్నపుడు మాత్రమే రికార్డులో చేర్చవలసియుండుట.

15. ప్రాసిక్యూషను తరపు కేసును ముగించిన మీదట, నిందితుడు ఎంచుకొను ప్రకారము వాఙ్గ్మూలమునగాని వ్రాతమూలకముగాని ఉత్తర వాదము చేయుమని నిందితుని కోరవలెను. అది వాఙ్గ్మూలమున చేయబడినచో రికార్డులో చేర్చకూడదు, వ్రాత పూర్వకముగ చేయబడినచో, బహిరంగముగ చదువ బడిన పిమ్మట దానిని రికార్డులో చేర్చవలెను, మరియు అట్టి సందర్భములో దాని నకలును ఒక దానిని అప్పుడే ప్రాసిక్యూటరకు ఈయవలెను.

ఉత్తర వాద సాక్ష్యము మరియు సాక్షుల పరీక్ష.

16. అటుపై ఉత్తర వాద సాక్ష్యమును ప్రదర్శించవలెను, మరియు ఆ సాక్షులు, ప్రాసిక్యూషను సాక్షుల మాదిరి ఉత్తర వాద పరీక్షకు పునః పరీక్షకు మరియు కమీషనర్లచే పరీక్షకు లోనై యుందురు

17. [ సాక్షుల పరీక్ష మరియు ప్రాసిక్యూటరుచే సాక్ష్యము] రద్దు చేయు చట్టము, 1876లోని 12వ చట్టము యొక్క 2 వ పరిచ్ఛేదము మరియు అనుసూచి, భాగము —1 ద్వారా రద్దుచేయబడినది.

వాఙ్మూల సాక్ష్యపునోట్సు.

18. కమీషనర్లుగాని, వారిచే నియమింపబడిన ఎవరేని వ్యక్తులుగాని, పూర్తి వాఙ్మూల సాక్ష్యము నకు నోట్సును ఆంగ్లములో వ్రాసి సాక్ష్యము ఇచ్చిన ఒక్కొక్క సాక్షికి బిగ్గరగా చదివి వినిపించి, మరియు అవసరమైనచో, అతడు సాక్ష్యము ఇచ్చిన భాషలో అతనికి విశదీకరించి మరియు ప్రొసీడింగ్‌లతో రికార్డు చేయవలెను.

పరిశీలనము ఎప్పుడు ఉత్తరవాదముతో సమాప్తమగును. ప్రాసిక్యూటరు ఎప్పుడు జవాబిచ్చుటకును సాక్ష్యముఇచ్చుటకును హక్కు కలిగియుండును. వాయిదా వేయించు కొనుటకు నిందితునికి హక్కు ఉండదు.

19. నిందిత వ్యక్తి వాఙ్మూల ఉత్తర వాదము మాత్రమే చేసి ఎట్టి సాక్ష్యమునుగాని ప్రదర్శించనిచో, అతని ఉత్తర వాదముతో ఆ పరిశీలనము సమాప్తమగును, అతడు వ్రాతపూర్వకముగా ఉత్తర వాదమును చేసినను లేక సాక్ష్యమును ప్రదర్శించినను, ప్రాసిక్యూటరు మొత్తము కేసుపై సాధారణమైన వాఙ్మూల జవాబు ఇచ్చుటకు హక్కు కలిగియుండును, మరియు ఉత్తర వాదములో ప్రదర్శింపబడిన ఏదైన సాక్ష్యమును ఖండించునట్టి సాక్ష్యమును కూడ ప్రదర్శించ వచ్చును, అట్టి సందర్భములో నిందిత వ్యక్తికి అందజేయబడిన జాబితాలో అట్టి క్రొత్త సాక్ష్యము చేర్చి యుండబడనప్పటికిని, ఆ చర్యలను వాయిదావేయించుకొను హక్కు అతనికి ఉండదు.

ఆరోపణకు వివరణ కోరుటకు, వాయిదా వేయుటకు అధికారము. వాయిదావేయు నిరాకరించుటకు కారణములను రికార్డులో చేర్చవలసి యుండుట.

20. ఆరోపణాంశములు, లేక వాటిలో ఏవైనను తగినంత స్పష్టముగాను ఖచ్చితముగాను లేవని కమీషనర్లు అభిప్రాయపడి నప్పుడు, కమీషనర్లు తమ వివేచనానుసారము వాటిని సవరించవలసినదని కోరవచ్చును, మరియు నిందిత వ్యక్తి దరఖాస్తుపై, యుక్తమైన కాలముపాటు పరిశీలనను వాయిదా వేయవచ్చును. అటుపై కమీషనర్లు ప్రాసిక్యూటరు యొక్క లేక నిందిత వ్యక్తి యొక్క దరఖాస్తుపై తాము సబబని తలచినచో, ఎవరేని సాక్షి యొక్క అనారోగ్యము, లేక అనివార్య గైరుహాజరీ, లేక ఇతర యుక్తమైన కారణముపై కూడ పరిశీలనను ఎప్పటికప్పుడు వాయిదా వేయవచ్చును. అట్టి దరఖాస్తు పెట్టుకొనబడి నిరాకరింపబడినప్పుడు కమీషనర్లు ఆ దరఖాస్తును, దానిని నిరాకరించుటకు వారి కారణములను, రికార్డులో చేర్చవలెను.

కమీషనర్ల చర్యల నివేదిక.

21. పరిశీలన సమాప్తమైన మీదట కమీషనర్లు వెంటనే, ప్రభుత్వమునకు ఆ కమీషను క్రింద తాముగైకొనిన చర్యలను నివేదించవలెను, మరియు చర్యల రికార్డుతోపాటు విడివిడిగా ఒక్కొక్క ఆరోపణాంశముపై తమ అభిప్రాయమును, మొత్తము కేసుపై వారు సబబని తలచు విమర్శలతో, పంపవలెను.

ఇంకనుసాక్ష్యము లేక విశదీకరణము కోరు అధికారము. అదనపు ఆరోపణాంముల పరిశీలన. ప్రత్యేక కమీషనర్ల నివేదిక నిర్దేశము. అంతిమ ఉత్తర్వులు.

22. ప్రభుత్వము కమీషనర్ల నివేదికను పర్యాలోచించిన మీదట, ఇంకను సాక్ష్యము తీపికొనవలసినదిగా గాని, వారి అభిప్రాయములను ఇంకనూ విశదీకరించ వలసినదిగా గాని, వారికి ఉత్తరువు ఈయవచ్చును. ప్రభుత్వము అదనపు ఆరోపణాంశములను రూపొందించవలెనని కూడ ఉత్తరువు ఈయవచ్చును, అట్టి సందర్భములో, అట్టి అదనపు ఆరోపణాంశములలోని నిజానిజములను గూర్చిన పరిశీలనను మొదటి ఆరోపణల విషయములో ఇందు ఆదేశించిన రీతిగానే జరుపవలెను. ప్రత్యేక కమీషనర్లు నియమింపబడినప్పుడు ప్రభుత్వము, తాను సబబని తలచినచో, కమీషనర్ల నివేదికను, నిందిత వ్యక్తి ఎవరికి అధీనస్థుడో అట్టి న్యాయస్థానమునకు గాని, ఇతర ప్రాధికారికిగాని ఆ కేసుపై వారి అభిప్రాయము కొరకు కూడ నిర్దేశించవచ్చును, మరియు అంతిమముగా, తమకు న్యాయమని తోచునట్టియు అట్టి కేసులలో తమ అధికారములకు అనుగుణముగా నుండునట్టియు ఉత్తర్వులను ఈయవలెను.

"ప్రభుత్వము" నకు నిర్వచనము.

23. ఈ చట్టములో "ప్రభుత్వము" అనగా కేంద్ర ప్రభుత్వము క్రింద నియోగించబడిన వ్యక్తుల విషయములో కేంద్రప్రభుత్వము అనియు రాజ్య ప్రభుత్వము క్రింద నియోగించబడిన వ్యక్తుల విషయములో రాజ్యప్రభుత్వము అనియు అర్థము.

కొందరు అధికారుల బర్తరఫును గూర్చిన అనుశాసనముల వ్యావృత్తి. వారివిచారణకై ఈ చట్టము క్రింద కమీషను.

24. ఈ చట్టములోనున్నదేదియు, ప్రధాన, లేక ఇతర సదర్ అమీనుల యొక్క, లేక డిప్యూటీ మేజిస్ట్రేట్ల యొక్క లేక డిప్యూటీ కలెక్టర్ల యొక్క సస్పెన్షను లేక బర్తరఫులను గూర్చి అమలులోనున్న ఏ చట్టమును గాని వినియమమును గాని రద్దు చేయునదిగా అన్వయింప బడరాదు, అయితే ప్రభుత్వము ఉపయుక్తమని తలచు ఏ సందర్భములోనైనను సదరు అధికారులలో ఎవరిపైనైనను గల ఏదేని ఆరోపణమును గురించి ఈ చట్టము క్రింద విచారణ మునకై కమీషనును జారీ చేయవచ్చును.

ఈ చట్టము క్రింద పరిశీలన లేకున్నను తొలగించు అధికారమునకు వ్యావృత్తి.

25. ఈ చట్టములోనున్నదేదియు ఎవరేని పబ్లికు సేవకుని ఏ కారణమును బట్టియైనను ఈ చట్టము క్రింద పరిశీలనము లేకున్నను సస్పెండు చేయుటకుగాని, తొలగించుటకుగాని ప్రభుత్వమునకు గల ప్రాధికారమునకు భంగమును కలిగించునదిగా అన్వయింపబడరాదు.